ఆర్థిక ఇబ్బందులతో వివాహిత ఆత్మహత్య

హవేళిఘనపూర్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:
హవేళిఘనపూర్ మండలంలోని బుధవారం నాడు సుల్తాన్‌పూర్ తండాలో వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ముడావత్ సుర్తి(48), ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఆదివారం నాడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఎలకల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడుతుండగా కుటుంబసభ్యులు గమనించి మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మూడు రోజుల పాటు మృత్యువుతో పోరాడి మరణించిందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల వలన తరచూ కుటుంబంలో గోడవలు జరుగుతుండేవని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హవేళిఘనపూర్ ఎస్ఐ ఆనంద్‌గౌడ్ తెలిపారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

నిందితుడికి సంవత్సరం జైలు శిక్ష, జరిమాన

హవేళిఘనపూర్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:
రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడికి జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ ఆనంద్‌గౌడ్ తెలిపారు. బుధవారం నాడు ఆయన హవేళిఘనపూర్‌లో మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో బానోత్ ప్రవిణ్ మరణించగా, బావ మరిది అయినా ధరావత్ వినోద్‌కు గాయాలయ్యాయి. ఈ రోడ్డు ప్రమాదంలో నిందితుడైన కె.సిద్దిరాంరెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేయగా, పూర్తి సాక్షాదారాలు పరిశీలించిన జిల్లా జడ్జి ఒక సంవత్సరం సాదారణ జైలు శిక్ష, 1500 రుపాయల జరిమాన విధించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బి నవీన్ కుమార్ తన వాదనలు వినిపించి నిందితుడికి శిక్షపడేలా కృషి చేశారు.

మొదటి రోజు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతం

ఇంటర్ పరీక్ష జరుగుతున్న తీరును అడిగి తెలుసుకుంటున్న సీపీ డా॥అనురాధ

ఇంటర్మీయట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ క్రాంతి

ఎడ్యుకేషన్‌హబ్‌లో విద్యార్థులను చెక్ చేస్తున్న దృశ్యం

సిద్దిపేట జిల్లాలో...

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : జిల్లాలో మొదటి రోజు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనాయి. పరీక్షను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించారు. నిమిషం అలస్యం నిబంధనతో విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందుగానే చేరుకున్నారు. పరీక్ష కేంద్రాలకు వద్ద చేరుకున్న విద్యార్థులు తమకు కేటాయించిన హాల్ నంబర్లను చూసుకున్నారు. అనంతరం విద్యార్థులను పరీక్ష నిర్వహకులు తనిఖీ చేస్తూ పరీక్ష కేంద్రంలోకి పంపించారు. జిల్లాలోని 44 పరీక్ష కేంద్రాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 11,039 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 10,328 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 711 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు.. జనరల్ విద్యార్థులు 8864 మందికి గానూ 8419 మంది హాజరు అయ్యారు. 95 మంది విద్యార్థులు హాజరు కాలేదు. వోకేషనల్ 2175 మందికి గానూ 1909 మంది హాజరు కాగా 88 మంది విద్యార్థులు హాజరు కాలేదు. పరీక్ష జరుగుతున్న తీరును సీపీ డా॥అనురాధ పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుస్తుగా 144 సెక్షన్ అమలు చేశారు. సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించారు.

సంగారెడ్డి జిల్లాలో...

సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ పరీక్షలు సజావుగా సాగేలా ఎవరికి వారు తమ వంతు సహకరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. బుధవారం ప్రారంభం అయిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షా కేంద్రాలను (సంగారెడ్డి ప్రభుత్వ జూనియర్ కశాశాల-బాలికలు, శ్రీతేజ ప్రయివేటు కళాశాల) జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరును పరిశీలించి విద్యార్థుల కొరకు ఏర్పాటు చేసిన సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 18వేల 780 మంది విద్యార్థులకు గాను 17వేల 988మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయినట్లు, 792 మంది విద్యార్థులు పరీక్షలకు దూరంగా ఉన్నట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, విద్యార్థుల సౌకర్యార్థమై పరీక్ష కేంద్రాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కలెక్టర్ వెంట ఇంటర్మీడియట్ అధికారి గోవింద్ రామ, తహసీల్దార్ దేవదాస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సునీతలు ఉన్నారు.

గజ్వేల్ పట్టణంలో

గజ్వేల్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త): ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర వార్షిక పరీక్షలు బుధవారం గజ్వేల్ పట్టణంలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. గజ్వేల్ పట్టణంలో మొత్తం 9 కళాశాలల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా మొదటి రోజు 2327 మంది విద్యార్థులకు గానూ 218 మంది గైర్హాజర్ కాగా 2019 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్‌హబ్‌లో గల ప్రభుత్వ జూనియన్ కళాశాలలో 360 మందికి గానూ 308 మంది పరీక్ష రాశార కి గానూ 324 మంది, మోడల్ స్కూల్‌లో 276 మందికి గానూ 266 మంది, ప్రగతి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో 239 మందికి గానూ 231 మంది, జిఎంఆర్ జూనియర్ కళాశాలలో 178 మందికి గానూ 162 మంది, విశ్వతేజ జూనియర్ కళాశాలలో 220 మందికి గానూ 209 మంది, గీతాంజలి జూనియర్ కళాశాలలో 284 మందికి గానూ 242 మంది, నాగార్జున జూనియర్ కళాశాలలో 215 మందికి గానూ 202 మంది, జ్ఞాన సరస్వతి జూనియర్ కళాశాలలో 154 మందికి గానూ 145 మంది పరీక్షలు రాశారు. ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను గజ్వేల్ ఏసిపి ఏ.బాలాజీ సందర్శించారు.

పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని, ఐదుగురు అంతకన్నా ఎక్కువ గుమికూడవద్దని సూచించారు. ప్రతి కేంద్రం వద్ద 500 గజాల దూరంలో ఉండాలని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నేరస్తులను పసిగట్టడంలో పోలీసు జాగిలాలు కీలకం

-జిల్లా పోలీసు కమిషనరేట్‌కు నూతనంగా వచ్చిన రెండు జాగిలాలు : సీపీ అనురాధ

సిద్దిపేటకు వచ్చిన పోలీసు జాగిలాలు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :
నేరస్తులను పసిగట్టడంలో పోలీసు జాగిలాలు నిరంతరం విధులు నిర్వహిస్తేనే ఉంటాయని సీపీ డా॥అనురాధ అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ శిక్షణ కేంద్రంలో శిక్షణ ముగించుకోవడంతో సిద్దిపేట పోలీసు కమిషనరేట్‌కు నూతనంగా కేటాయించిన 2 పోలీసు జాగిలాలు వచ్చాయి. ఈ సందర్భంగా సీపీ డా॥అనురాధ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నో రకాల కేసులను ఛేదించడంలో, అధారాల సేకరణలో పోలీసు జాగిలాల పనితీరు ప్రశంసనీయమని కొనియాడారు. జిల్లాలో పోలీసు జాగిలాల సంఖ్య రెండు కలుపుకొని 9కి చేరుకున్నట్లు తెలిపారు. జాగిలాల అరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ వాటి సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాగ్ స్క్వాడ్ సిబ్బందికి సూచించారు. రానా, సిరి పేరు గల బెల్జియం మెలోనోయిస్ జాతికి చెందిన రెండు జాగిలాలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు రామచంద్రరావు, పూర్ణచందర్, రోహిత్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది భాను, నవీన్, వెంకటేష్, శ్రావణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని డయగ్నొస్టిక్ సెంటర్లపై కలెక్టర్ నజర్.?

-ఉక్కు పాదం మోపాలని డిఎమ్‌హెచ్‌వొకు ఆదేశం

-డిఎంహెచ్‌వొ ఆదేశాలతో హుస్నాబాద్ ల్యాబ్‌ల్లో తనిఖీలు

హుస్నాబాద్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త
ఆదివారం రోజున ప్రభాతవార్తలో సర్కార్ దావాఖానాలో ప్రైవేట్ ల్యాబ్‌ల గోల అనే శీర్షికతో వార్త ప్రచూరితం కాగా ఈవిషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి హుస్నాబాద్ డయగ్నోస్టిక్ సెంటర్లపై నజర్ పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది.హుస్నాబాద్‌లో నర్సింగ్‌హోమ్‌లుగా మారిన రక్త పరీక్ష కేంద్రాలతో పాటు ఆరకొర వసతులతో అమాయక రోగుల నుండి దండిగా వసూళ్లకు పాల్పడుతున్న వారితో పాటు ఎలాంటి అర్హత లేకుండా యధేచ్ఛగా సాగుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కాశీనాధ్‌కు ఆదేశాలు ఇవ్వగా డిఎంహెబ్‌వొ ఆదేశాలతో డిప్యూటీ డిఎంహెచ్‌వొ ప్రభాకర్ మంగళవారం తనిఖీలు నిర్వహించి అనుమతి లేని ల్యాబ్‌లకు జరిమానా విధించినట్లు తెలిసింది.ఇదిలా ఉండగా వైద్యఆరోగ్యశాఖాధికారులు అన్ని ల్యాబ్‌లను తనిఖీ చేయకుండా కొన్నింటిని ఆమత్రమే చేయడంతో మొగతా ల్యాబ్‌ల్లో పరీక్షలు యధావిధిగానే నిర్వహిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. పట్టణంలోని హన్మకొండ రహదారి సమీపంలోని ల్యాబ్‌ల్లో డాక్టర్ల అవతారంలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పుకుంటున్నారు.

హుస్నాబాద్‌లో ఇంటర్ పరీక్షలు ప్రశాంతం..

-క్షణం ఆలస్యమైన ముగ్గురు విద్యార్థులను అనుమతించలేదు

-పరీక్షల్లో మొత్తం 719విద్యార్థులు ..45మంది విద్యార్థుల గైర్హాజరు

.క్షణం ఆలస్యమైన విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించని దృశ్యం

హుస్నాబాద్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు హుస్నాబాద్ పట్టణంలో ప్రశాంతంగా జరిగాయి.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్‌లు బందోబస్తు ఏర్పాటుచేసి పరీక్షాకేంద్రాల వద్ద పహారా కాసారు .ఇందుకోసం విధించిన 144సెక్షన్‌ను పకడ్బంధీగా అమలు చేసి పరీక్ష కేంద్రాల వద్దకు ఇతరులను ప్రవేశించకుండా పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో పరీక్షలకు ఆలస్యంగా కేంద్రాలకు వచ్చిన మగ్గురు విద్యార్థులను పరీక్షకేంద్రల్లోకి అనుమతించలేదు.హుస్నాబాద్‌లో మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా 719మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉంది,పట్టణంలో మోడల్‌స్కూల్,బాలురకళాశాల,బాలికలకళాశాల కాగా ఈ రోజు పరీక్ష రాయాల్సిన 45మంది పరీక్షలకు గైర్హాజరయ్యారు.మోడల్‌స్కూల్‌లో 240 కాగా ఇందులో 233మంది విద్యార్థులు హాజరయ్యారు.ఇందులో ఏడురు గైర్హాజరు కాగా ప్రభుత్వ బాలుర కళాశాలలో 247మంది ఇందులో పదిమంది గైర్హాజరు అయ్యారు.బాలికల కళాశాలలో 232మందిని కేటాయించగా ఇందులో విద్యార్థుల్లో 204హాజరు కాగా 28మంది గైర్హాజరయ్యారు.

కేతకి ఆలయాన్ని దర్శించుకున్న కేంద్ర మంత్రి

ఝరాసంగం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఝరాసంగం లోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి ఆలయాన్ని బుధవారం కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి పార్టీ జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిలతో చేరుకోగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ యం జైపాల్‌రెడ్డి, బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి సిద్దేశ్వర స్వామి, బసవరాజ్ పాటిల్, బంటు విశ్వనాథం, సంగమేశ్వర్, శ్రావణ్ సింగ్ ఠాకూర్, నాగేష్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

కేతకి ఆలయాన్ని దర్శించుకుంటున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ఖేడ్ మున్సిపల్ చైర్మన్‌గా ఆనంద్ స్వరూప్ శెట్కార్

-చైర్మన్ వైస్ చైర్మన్ పదవులు కాంగ్రెస్ పార్టీకే కైవసం

నారాయణఖేడ్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:
నారాయణఖేడ్ పట్టణ మున్సిపాలిటీపై కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ఛైర్మన్‌గా , వైస్ ఛైర్మన్‌లుగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఛైర్మన్‌గా ఆనంద్‌స్వరూప్ శెట్కార్, వైస్ ఛైర్మన్‌గా దారం శంకర్‌సేట్‌లు ఏకగ్రీవంగా గురువారం ఎన్నికయ్యారు. ఈనెలలో కాంగ్రెస్ పార్టీ 12గురు కౌన్సిలర్లు , బిఆర్ఎస్ పార్టీ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్‌లపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టారు. 15 మంది కౌన్సిల్ సభ్యులకు గాను 12 మంది అవిశ్వాస తీర్మాణానికి చేతులు ఎత్తారు. ఎలక్షన్ కమిషన్, కలెక్టరు పరిశీలించిన తర్వాత అవిశ్వాసంలో ఎవరికీ విప్ జారీ చేయక పోవడం వల్ల ఛైర్మ న్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక ఏకగ్రీవంగా అయ్యింది. గురువారం ఎన్నిక సందర్భంగా 15 మంది కౌన్సిలర్లు ముగ్గురు ఎక్స్‌ఆఫిషియా మొత్తం కలిపి 18 మందికి 11 మంది కౌన్సిలర్లు, ఎక్స్ ఆఫిషియా ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి ఓటు వేయడంతో 12 మంది మద్దతు లభించడంతో ఏకగ్రీవం అయ్యింది. ఛైర్మన్‌గా ఆరవ వార్డుకు చెందిన కౌన్సిలర్ ఆనంద్‌స్వరూప్ శెట్కార్, వైస్ చైర్మన్‌గా 3వ వార్డు కౌన్సిలర్ దారం శంకర్‌లను ఎన్నికున్నారు. ఎన్నికల అధికారి నారాయణఖేడ్ ఇంచార్జి ఆర్డీఓ , డిప్యూటీ కలెక్టరు వసంతకుమారి నూతన ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. 15 మంది కౌన్సిలర్లలో 11 మంది కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపగా మిగిలిన నలుగురు కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానంలో పాల్గొనలేదు. మొతన్తనికి నారాయణఖేడ్ మున్సిపాలిటీ ఛైర్మన్‌గా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపాల్ కౌన్సిలర్లు, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, అప్పారావు శెట్కార్, శ్రీనివాస్, నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఛైర్మన్‌లకు ధృవీకరణ పత్రం అందజేస్తున్న అదనపు కలెక్టరు వసంతకుమారి

నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

పొద్దు తిరుడు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

బెజ్జంకి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :
రైతులు తాము పండించిన పొద్దు తిరుగుడు పంటను పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలను పాటించి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఎమ్మెల్యే డా॥ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో బుధవారం పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు తేమ శాతం లేకుండా పూర్తిగా అరిన తర్వాత, ఇతరత్రా గింజలు మట్టి లేకుండా నాణ్యతతో కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి ప్రభుత్వం అందిస్తున్న రూ.6760 మద్దతు ధరను పొందాలన్నారు. అనంతరం బుధవారం సైన్స్ డే సందర్భంగా అదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్‌లో పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రయోగాలను సందర్శించారు. అనంతరం మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కాశిలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయా కార్యక్రమాలలో పిఎసిఎస్ చైర్మన్, పార్టీ నాయకులు తన్నీరు శరత్‌రావు, ముక్కిస రత్నాకర్‌రెడ్డి, ఓగ్గు దామోదర్, పిఎసిఎస్ డైరెక్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిపల్లిలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం

రెడ్డిపల్లి గ్రామంలోని జడ్‌పిహెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నర్సాపూర్ ,ఫిబ్రవరి 28.ప్రభాతవార్త:
నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలోని జడ్‌పిహెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో బుదవారం మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన జెండర్ స్పెషలిస్ట్ నాగమణి మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం (బేటి బచావో బేటి పడావో) గురించి వివరించారు. అంతేగాక సుకన్య సమృద్ధి యోజన, గుడ్‌టచ్ బ్యాడ్ టచ్ గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. చైల్డ్ మ్యారెజ్, చైల్డ్ ట్రాఫికింగ్, చైల్డ్ లేబర్,పోక్సో యాక్టు గురించి ఫైనాన్సియల్ లిటరీస్ రమేశ్ వివరించండం జరిగింది. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులుజెండర్ స్పెషలిస్ట్ కవిత, నాగమణి, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

రాముని గురించి మాట్లాడితే సజీవ దహనానికి సిద్ధం

-రాజకీయాలతో సంబంధంలేని నాతల్లిని అవమానపరుస్తావా
-నా దయవల్లనే అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ వయ్యావని మరిచిపోవద్దు
-దమ్ముంటే ఎంపి పదవికి రాజీనామా చేసి సవాలు చేయి
-బండి సంజయ్‌పై మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త
ప్రజాహిత యాత్ర సందర్భంగా కరీంనగర్ ఎంపి,బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తల్లి విషయంలో చేసిన ఆరోపనలపై మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం ఘాటుగా స్పందించారు.శ్రీరాముని గురించి గాని అక్షింతల విషయంలో గాని తాను ఎప్పుడూ మాట్లాడలేనని,ఒక వేళ రాముని విషయంలో తాను మాట్లాడి ఉంటే సజీవ దహనానికి సిద్ధంగా ఉన్నానన్నారు.బండి సంజయ్ ఎంపిగా ఉన్న ఐదేళ్లలో హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏం చేశావని ప్రశ్నిస్తే తన రాజకీయ లబ్దికోసం తప్పుడు ఆరోపనలు చేస్తూ రాజకీయాలకు సంబందం లేని నా తల్లిని అవమానసరచారని ఆవేదన వ్యక్తం చేశారు.తాను రామున్ని ఆరాదించే వ్యక్తినని..ఎప్పుడు తప్పుగా మాట్లాడలేనన్నారు.బండి సంజయ్ చిల్లర,చౌకమారు మాటలు మానుకోవాలని హెచ్చరించారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయిన నీవు ఎంపిగా తమ తత్వాన్ని రెచ్చగొట్టి ఎంపిగా గెలిచి మళ్లీ గెలిస్తా రాజీనామా చేస్తావా అని ప్రశ్నించడం విడూరంగా ఉందన్నారు.తనకంటే ముందుగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా నేను గెలిసిన అనే విషయం గుర్తుంచుకోవాలన్నారు.దమ్ముంటే సవాలు విసిరేముందు తన ఎంపి పధవికి రాజీనామా చేసి మాట్లాడాలని సవాలు విసిరారు.గతంలో నాదయ వల్లనే అర్బన్‌బ్యాంక్ డైరెక్టర్ అయ్యావని మరచిపోవద్దని హితవు పలికారు. ఇప్పటికైనా మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు

చేర్యాల (దూల్మిట్ట), ఫిబ్రవరి 28, ప్రభాతవార్త
ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా రవాణి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మద్దూరు ఎస్సై యూనస్ అహ్మద్ అలీ తెలిపారు. బుధవారం దూల్మిట్ట మండలం జాలపల్లి గ్రామ శివారులో ఇసుకను అక్రమంగా తరలించే వ్యక్తులు జాలపల్లి వాగులోకి మట్టి రోడ్డును ఏర్పాటు చేసుకుని అక్కడి నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని సమాచారం అందడంతో మద్దూరు ఎస్సైతో పాటు దూల్మిట్ట మండలం ఆర్ఐ ఐలయ్య, పోలీసు సిబ్బందితో కలిసి వాగులోకి ఏర్పాటు చేసుకున్న బాటను జెసిబి సహాయంతో తొలగించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే వాహనాలతో పాటు వ్యక్తులపై కూడా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : చేర్యాల ఎస్సై దామోదర్
చేర్యాల పోలీస్‌స్టేషన్ పరిధిలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై దామోదర్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ప్రభాతవార్తతో ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఎక్కడైన అక్రమంగా ఇసుక తరలించిన, జూదం, గంజాయి వంటి మత్తుపదార్థాలు అమ్మెవారు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందిచాలన్నారు. సమాచారం అందిన సదరు వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

ఇసుక రవాణాదారులు ఏర్పాటు చేసుకున్న మట్టిరోడ్డును జేసిబి సహాయంతో తొలగిస్తున్న పోలీసులు,రెవెన్యూ అధికారులు

పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి : జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి

సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:
రానున్న పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేలా అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి సూచించారు. బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో పోలీసు అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. పోలీసు ఠాణాల్లో పెండింగ్‌లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల వివరాలను ఎస్‌పి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేలా ఇప్పటి నుంచే ప్రణాళిక బద్ధంగా విధులు నిర్వహించాలన్నారు. పోలీసు ఠాణాల పరిధిలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ రవాణాలు జరుగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సంజీవరావు, సంగారెడ్డి, నారాయణఖేడ్, పటాన్‌చెరు డిఎస్‌పిలు సత్తయ్య గౌడ్,వెంకట్‌రెడ్డి,రవీందర్‌రెడ్డి, పోలీసు అధికారులు బి రమేష్,భాస్కర్,విజయ్‌కృష్ణ,సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

రివ్యూ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి

విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

విలేకరులతో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

కొమురవెల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : బిజెపి అధ్వర్యంలో నిర్వహించే విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని అ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. బిజెపి అధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు పరిధిలో మార్చి 1న విజయ సంకల్ప బస్సు యాత్ర కొమురవెల్లి మండల కేంద్రంలో ప్రారంభం అవుతుందన్నారు. కార్యక్రమానికి కేంద్ర మంత్రి నారాయణస్వామి హాజరవుతారని తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభం అయ్యే విజయ సంకల్ప బస్సు యాత్రకు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు కుడి మల్లేశం, బిక్షపతి, నాగరాజు, శ్రీనివాసు, కిరణ్‌కుమార్, శివకుమార్, హరికృష్ణ, సానాది కర్ణాకర్, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

నూతన వధువుకు పుస్తెలుమెట్టెల పంపిణీ

బెజ్జంకి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : మండల పరిధిలోని గాగిళ్లాపూర్ గ్రామానికి చెందిన రేఖ వివాహ నిమిత్తం బుధవారం కరీంనగర్ డైరీ అధ్వర్యంలో పుస్తెమట్టెలు అందజేశారు. కార్యక్రమంలో డైరీ ప్రతినిధులు ధనుంజయ్, చింతలపల్లి కొండారెడ్డి, బద్దం రమణారెడ్డి, రాగి సంధ్య, సదయ్య, రాగి మల్లవ్వ, ముత్తయ్య, పైడిపల్లి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

బెజ్జంకి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామ మాజీ సర్పంచ్ కనగండ్ల రాజేశం తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అయన వెంట పార్టీ నాయకులు పాకాల మహిపాల్‌రెడ్డి, లక్ష్మణ్, తిరుపతి, దీటి రాజు తదితరులు ఉన్నారు.

ఎంపి బండి సంజయ్‌పై విష ప్రచారం మానుకోవాలి

బెజ్జంకి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌పై విష ప్రచారం మానుకోవాలని బిజెవైఎం మండల అధ్యక్షులు తూముల రమేష్ అన్నారు. బుధవారం అయన విలేకరులతో మాట్లాడారు. కేవలం రాజకీయ లబ్ది కోసమే కాంగ్రెస్ నాయకులు బండి సంజయ్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బండి సంజయ్ చేపట్టిన ప్రజా హిత యాత్రకు ప్రజల నుంచి వస్తున్న అదారణ చూసి ఓర్వలేకనే అయనపై విషం చిమ్ముతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలే తగిణ గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

ఆరోపణలు,ప్రత్యారోపణలు ఆపి అభివృద్ధికి పాటుపాడండి

-బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లిఖార్జునరెడ్డి

మాట్లాడుతున్న మల్లిఖార్జునరెడ్డి

హుస్నాబాద్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలలో సానుభూతి పొందేందుకే బిజెపి,కాంగ్రెస్ నాయకులు ఆరోపనలు,ప్రత్యారోపనలు చేసుకుంటున్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అయిలేని మల్లిఖార్జునరెడ్డి అన్నారు.బుదవారం రోజున పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం మానేసి నియోజకవర్గ అభివృద్దిపై దృష్టి సారించాలని హితవు పలికారు.అభివృద్ధి చేస్తారని ప్రజలు అధికారం కట్టబెడితే అభివృద్ధి పక్కన పెట్టి విమర్శలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.అధికారంలో ఉన్న ఎంపి సంజయ్,మంత్రి పొన్నం ప్రభాకర్‌లు ఈ ప్రాంతం అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బుర్ర శ్రీనివాస్,అయిలేని గాల్‌రెడ్డి,పాకాల శ్యాంసుందర్ గౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కేరళా స్కూల్‌లో సైన్స్‌ఫెయిర్ వేడుకలు

విద్యార్థుల ప్రదర్శనలు పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్,కరస్పాండెంట్

హుస్నాబాద్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త

హుస్నాబాద్‌లోని కేరళా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుదవారం సైన్స్ ఫెయిర్ వేడుకలను పాఠశాల ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో పాఠశాల విద్యార్థులు దాదాపు 50కిపైగా ప్రదర్శనలు చేసి ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ రాజేందర్ మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతీ ఏటా ఫిబ్రవరి 28న సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తారని సూచించారు.నేడు నిర్వహించిన కార్యక్రమం ఎస్‌సిఈఆర్‌టి తెలంగాణ వారి సూచనల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లి శైలేందర్,విద్యార్థుల తల్లితండ్రులతో పాటు అధ్యాపక బృధం పాల్గొన్నారు.

సిసి రోడ్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

గజ్వేల్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 12, 18, 20 వార్డుల్లో జరుగుతున్న సిసి రోడ్ల పనులను మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఆయన వెంట కాంట్రాక్టర్ బాలకృష్ణారెడ్డి, ఏఈఈ తదితరులు ఉన్నారు.

నూతన సిసి రోడ్డును పరిశీలిస్తున్న కమిషనర్ నర్సయ్య

వైషమ్యాలు రెచ్చగొడుతూ ప్రచారం కోసమే ఆరోపణలు

-బండి సంజయ్ తీరును ఎండగట్టిన జెఏసి కో ఆర్డినేటర్ మేకల వీరన్నయాదవ్,గడిపె మల్లేష్

హుస్నాబాద్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త

హిందూ మతోన్మాదంతో తలకెక్కిన పైత్యంతో పార్లమెంట్‌సభ్యులు బండి సంజయ్‌కుమార్ కేవలం ఈ ప్రాంతంలో వైషమ్యాలు రెచ్చగొడుతూ ప్రచారం చేసుకుని ఓట్లు దండుకునేందుకు పాటుపడతున్నాడని జెఏసి కోఆరిడనేటర్ మేకల వీరన్న యాదవ్,సిపిఐ నాయకులు గడిపె మల్లేష్ తీవ్రంగా దుయ్యబట్టారు.ఈ మేరకు ఈ రోజు విలేఖరులతో జెఏసి నాయకులు మాట్లాడుతూ ప్రపంచంతో తనకు మాత్రమే దేవుడు ఉన్నట్లుగా అదీ రాముడు ఒక్క తనవాడనే అహంతో ఇలా నీచంగా మాట్లాడటం దుర్మార్గమని దుయ్యబట్టారు.ఇక్కడి ప్రజలు అసలు రాముడుని కొలువకుండానే ఉంటారనే అతను భావించడం దుర్మార్గమని అంటూ ఇప్పటికైనా బండి సంజయ్ తన విధానాన్ని మార్చుకోని పక్షంలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు.అసలు రాష్ట్రమంత్రి ప్రజల కోసం అభివృద్ధి విషయంపై మాట్లాడితే డొంకతిరగిన విధానంతో బండి సంజయ్ మాట్లాడటం మరీ విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.గతంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సమయంలో ముఖం చూపించిన సంజయ్ మళ్ళీ ప్రజలకు కలిసి వారి బాధలను తెలుసుకున్నాడా అని ప్రశ్చించారు.ఎమైనా అంటే రామాయంపేట నుండి ఎల్కతుర్తి వరకు జాతీయ రహదారి అంటూ పాట పాడుతాడని అభివృద్ధిలో ఇంకా హుస్నాబాద్‌లో కేంద్రీయవిద్యాలయం కానీ.నవోదయవిద్యాలం లాంటివి ఏమి తెచ్చాడని ప్రశ్నించారు.జన్మనిచ్చిన తల్లి గురించి ఇంత హీనంగా మాట్లాడిన బండి సంజయ్ తాను తన పుట్టక గురించి తన తల్లిని అడిగి తెలుసుకోవాలని సూచించారు.ఇప్పటికైనా తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు కాంగ్రెస్ సీనియర్‌నాయకులు పెరుమాండ్ల నర్సాగౌడ్,నాంపల్లి సమ్మయ్య,సాంస్కతిక సారథి ముక్కెర సంపత్‌కుమార్,అయిలేని మల్లారెడ్డి,అయిలేని సంజీవరెడ్డి,ఇల్లందుల లక్ష్మణ్‌గౌడ్,ఎల్లయ్య,పచ్చిటమ్ల రవిందర్‌గౌడ్,గొర్ల అయిలేష్‌యాదవ్ పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో విలేఖరులతో మాట్లాడుతున్న జేఏసి నాయకుల దృశ్యం

మేడిగడ్డను మేము చూస్తాం

-ఆర్‌అండ్‌ఆర్ కాలనీ భూనిర్వాసితులు

గజ్వేల్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు మార్చి 1న మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శిస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆర్‌అండ్‌ఆర్ ముంపు బాధితుల సంఘం నాయకులు హయాతొద్దీన్, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి, కరుణాకర్‌రెడ్డి, పోచయ్య, అశోక్‌లు అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రి కెటిఆర్ మేడిగడ్డను సందర్శిస్తానని చెప్పడం ఏమిటని, ఆర్‌అండ్‌ఆర్ కాలనీ బాధితులం కూడా మేడిగడ్డకు తీసుకుపోవాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల, కాళేశ్వరం ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వకున్నా నిర్మించారని, రెండుమూడుసార్లు ఇంజనీరింగ్ అధికారులు చెప్పినా పట్టించుకోకుండా నిర్మాణం చేశారన్నారు. ఫలో మేడిగడ్డ కార్యక్రమానికి కొండపోచమ్మ, మల్లన్నసాగర్ బాధితులతో పాటు మేడారం, సుందిల్ల, అన్నారం బాధితులకు కూడా బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ముంపు బాధితులను పట్టించుకోకుండా కట్టిన ప్రాజెక్టులలో నాణ్యత లేకుండాచేసి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని బిజెపి నాయకులతో పాటు మమ్మల్ని కూడా తీసుకుపోవాలన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో మా భూములు తీసుకొని మాకు నష్టపరిహారం ఇవ్వకుండా చేశారని, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజ నర్సింహ ప్రస్తుత ఆరోగ్య శాఖ మంత్రి మాకు అన్ని విధాలుగా తోడున్నాడన్నారు. ఏదిఏమైనా మేడిగడ్డ బ్యారేజీని సందర్శించడం వల్ల ఒరిగేదిలేదని, మల్లన్నసాగర్ ముంపు గ్రామాల ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న హయాతొద్దీన్

ఎంపి బండి సంజయ్‌ను అరెస్ట్ చేయాలి

- మండల అధ్యక్షుడు వాసరి లింగరావు

ఎంపి బండి సంజయ్ దిష్టి బోమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం

కొండపాక, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బుధవారం బిజెపి పార్టీ కరీంనగర్ ఎంపి బండి సంజయ్ దిష్టి బోమ్మను వెలికట్ట క్రాస్ రోడ్డులో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు వాసరి లింగరావు మాట్లాడుతూ బిజెపి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా యాత్ర హుస్నాబాద్ వచ్చిన సందర్భంగా బండి సంజయ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు మంత్రి తల్లిని అవమానించే విధంగా వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమైనటువంటి చర్య అన్నారు. రాజ్యంగబద్దమైన హోదలో ఉన్న ఎంపిగా కొనసాగుతున్న అయన కించపరిచే వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు చాలా ప్రమాదకరమైన చర్య అన్నారు. బిజెపి కులాల పేరుతో, మతాల పేరుతో విద్వేషాలను రెచ్చగొట్టి మళ్ళీ అధికారంలోకి రావాలని కపట నాటకాలు అడుతుందని దానికి ప్రజలే రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెపుతారన్నారు. మంత్రిని దూషించిన బండి సంజయ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మంచాల చిన్న శ్రీనివాస్, నాయకులు అంజయ్య, గజ్వేల్ సుదర్శన్, నూరోద్దిన్, సిద్దులు, మాజీ ఉప సర్పంచ్ కొమురయ్య అఖిల్, మధు, ప్రతాప్ చందర్, కనకరావు, సంజు, శంభయ్య, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

-ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు

నర్సాపూర్ ,ఫిబ్రవరి 28.ప్రభాతవార్త: బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల పాలనలో నర్సాపూర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ లు విమర్శించారు. బుదవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గానికి మంజూరైన నిదులన్ని అప్పటి మంత్రి హారీష్‌రావు సిద్దిపేటకు తీసుకవెళ్లాడని అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయే తప్ప బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమిలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తుందని ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని వివిద అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం ఎన్ఆర్ ఈజిఎస్ నిధుల కింద 11 కోట్లు మంజూరు చేయగా మరో 10 కోట్లు స్పెషల్ ఫండ్ కోసం ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపినట్లు తెలిపారు.అంతేగాక నర్సాపూర్‌మున్సిపాలిటీ అభివృద్ధిగాను ప్రభుత్వం 31 కోట్లు మంజూరు చేసిందన్నారు.ఈ నిధులతో మున్సిపాలిటీ పరిదిలోని వార్డుల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే సునీతారెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పై లేనిపోని ఆరోపణలు చేసున్నారని వాటిని ప్రజలు నమ్మవద్దని అన్నారు. అమేరకు నర్సాపూర్ పట్టణంలోని పలువార్డుల్లో కాంగ్రెస్ నాయకులు పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి శ్రీనివాస్‌గుప్త,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్,నాయకులు రశీద్,ఎద్దు మల్లేష్‌యాదవ్,ఉదయ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనతో శాస్త్రీయ దృక్పథం

-హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్

విద్యార్థుల ప్రదర్శనలు పరిశీలిస్తున్న ఎస్ఐ మహేష్

హుస్నాబాద్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త

వైజ్ఞానిక ప్రదర్శనతోనే విద్యార్థులకు శాస్త్రీయ దృక్పదం పెరుగుతుందని హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్, శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ తిరుమల్ లు అన్నారు.బుదవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో నిర్వహించిన సైన్స్‌ఫెయిర్‌లో పాఠశాలకు ముఖ్య అతిధిగా హాజరైన ఎస్ఐ ప్రిన్సిపాల్‌తో కలసి విద్యార్థులు తయారు చేసిన శాస్త్రీయ సాంకేతిక నమూనాలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు నమూనాలు తయారు చేయడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో పాఠశాలల చైర్మెన్ మల్లెపాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య,ఎజిఎం మధు,కోఆర్డినేటర్ నాయుడు,డిఎన్ తిరుపతి,ఏవో తిరుపతితో పాటు పిఈటిలు,అధ్యాపక బృధం,విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

రాంపూర్ గ్రామపంచాయతీకి రేవంత్ రెడ్డి చిత్రపటం అందజేత

గ్రామ పంచాయతీ కార్యాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటం అందజేస్తున్న దృశ్యం

సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటం ఉండాలని సిద్దిపేట రూరల్ మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు గ్యార రఘుపతి మహారాజ్ అన్నారు. మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామ పంచాయతీలో బుధవారం పంచాయతీ కార్యదర్శి బోయిని యాదగిరికి కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ అధ్వర్యంలో సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్ర పటం అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ అధికారులు ప్రోటోకాల్ పాటించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నిలలో ఇచ్చిన అరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేసి తీరుతుందన్నారు. ప్రజలకు ప్రజాపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం కార్యదర్శిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సంపంగి నవీన్, మిట్టపల్లి రాజయ్య,క్యాతం చంద్రయ్య, పిట్ల వెంకటి, తాడేపు లింగం, గ్యార బాబు, బట్టు పర్శరాములు, గ్యార కళ్యాణ్, గా్యర స్వామి, గ్యార లీలా, అనంద్, ఎం.డి.రియాజ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నౌరిష్ ద చేంజర్ అవార్డు అందుకున్న భుజంగం

మాజీ చీఫ్ జస్టీస్ ఎస్‌వి రామణచే అవార్డు అందుకుంటున్న భుజంగం

మునిపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన అక్షయ పాత్ర ఫౌండేషన్ 15వ వార్షికోత్సవంలో మండలంలోని మేలసంగం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు యం భుజంగం నౌరిష్ ద చేంజర్ అవార్డును అందుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ చీఫ్ జస్టీసన ఎస్‌వి రమణ భుజంగంకు అవార్డును అందించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా భుజంగం మాట్లాడుతూ ఆవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని, అందుకు సహకరించిన ఎంఈఓ దశరథ్, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఏసిపి బాలాజీ

వర్గల్‌లో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏసిపి బాలాజీ

వర్గల్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త): ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభం కాగా వర్గల్ మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని గజ్వేల్ ఏసిపి బాలాజీ సందర్శించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున 500 గజాల లోపు జనం గుమికూడవద్దని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

విద్యార్థుల ప్రదర్శనలను తిలకిస్తున్న ఎంఈఓ

విద్యార్థులు రంగులతో వేసిన బొగోళిక రూపాన్ని పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

నవోదయలో వైజ్ఞానిక దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

జంగపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైన్స్ డే సందర్భంగా పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా సైన్స్ దినోత్సం

ములుగు, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త): మండలకేంద్రమైన ములుగులోని స్వామి వివేకానంద విద్యాలయంలో జాతీ య సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం సైన్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ ఉదయ భాస్కర్‌రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే వివిధ విభాగాలలో ప్రయోగాలు చేస్తే మంచి శాస్త్రవేత్తలుగా ఎదగవచ్చని తెలిపారు. విద్యార్థులు రూపొందిం చిన ఎగ్జిబిట్స్ చాలా అద్భుతంగా ఉన్నాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్, పాఠశాల కరస్పాండెంట్ ప్రభాక ర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు నాగరాణి, ఇంచార్జ్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంఐ ఎస్ వెంకటేశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొండపాక, కుకునూరుపల్లి మండలంలో...

కొండపాక, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : సైన్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం కొండపాక, కుకునూరుపల్లి మండలాల పలు పాఠశాలలో సైన్స్ యొక్క గొప్పదనం గురించి ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా కొండపాక బాలుర, బాలికల, తిమ్మారెడ్డిపల్లి, ఖమ్మంపల్లి, రాయవరం, చిన్న కిష్టాపూర్, కుకునూరుపల్లి తదితర పాఠశాలల్లో ఘనంగా సైన్స్ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఒ శ్రీనివాస్‌రెడ్డి, అయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వర్గల్ మండలంలో..

వర్గల్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త): వర్గల్ మండలం గౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మనోహర్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస, క్విజ్, రంగోళి, పాటల పోటీలు నిర్వహించారు. అలాగే పలువురు విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టుల ఎగ్జిబిట్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సర్ సివి.రామన్ సైన్స్ పట్ల విజ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకునేవిధంగా రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, మహాలక్ష్మి, చంద్రారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

వర్గల్ మండలంలో...

వర్గల్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త): వర్గల్ మండల పరిధిలోని నవోదయ విద్యాలయలో బుధవారం సర్ సి.వి.రామన్ జయంతి సందర్భంగా వైజ్ఞానిక దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ రాజేందర్ మాట్లాడుతూ వైజ్ఞానిక రంగానికి ప్రభుత్వం చేయూతనిస్తోందని, విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఇటీవల టిఐఎఫ్ఆర్, ఐఐటి వంటి ప్రఖ్యాత సంస్థలు విద్యార్థులను ప్రోత్సహించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించి వైజ్ఞానిక రంగంపై అవగాహన, ఆసక్తి పొందేలా నవోదయ విద్యార్థులను సందర్శనల ద్వారా ఉత్సాహపరిచాయని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి సర్ సి.వి.రామన్ అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. కార్యక్రమంలోఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లాలో...

సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : ప్రకృతిలో జరుగుతున్న ప్రతి విషయం వెనుక శాస్త్రీయత దాగి ఉందనేది పరిశీలన ప్రయోగాల ద్వారానే నిర్మించవచ్చని పాఠశాల డైరెక్టర్ సి.హెచ్.సత్యం అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని భారత్‌నగర్ శ్రీ వాణి స్కూల్‌లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీవీ రామన్ ఎఫెక్ట్ భారతదేశానికి ఎంతో మంచి పేరు తీసుకు వచ్చిందన్నారు. చదివితే ఎన్నో కొత్త అవిష్కరణలకు బీజం పడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, క్విజ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు, సైన్స్ ఉపాధ్యాయులకు పాఠశాల డైరెక్టర్ సి.హెచ్.సత్యం చేతుల మీదుగా మెమోంటోలను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మిరుదొడ్డిలో..

అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పెంచేది విజ్ఞాన శ

తోరుమామిడి గ్రామంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులు మానవుని ఆహార పక్రియపై వివరిస్తున్న విద్యార్థులు

తోరుమామిడి పాఠశాల్లో సైన్స్ దినోత్సవం

బంట్వారం,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త; బంట్వారం మండల పరిధిలోని తోరుమామిడి గ్రామంలో ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం నాడు నిర్వహించారు. ఇందులో ప్రస్తుతం భారతదేశంలో అవిష్కరించిన నూతన సాంకేతిక పరిజ్ఞానం కూడిన ప్రయోగాలను వారు అవిష్కరించారు.ప్రధానంగా వాతావరణ పరిస్థితులపై ఖగోళ తదితర అంశాలపైన సాటిలైట్ కార్య విధానాలను వివరించారు. నూతన వ్యవసాయ విధానాలను కోత్త అవిష్కరణలుతెలయజేస్తూ విత్తన అభివృద్ధి ప్రయోగాల ద్వారా వివరించారు. అదే విధంగా ఖగోళ శాస్త్రం సంబంధించిన వాతావరణ పరిస్థితులు పున్నమి, అమావాస్య,రాత్రి తదితర ప్రయోగాల ద్వారా అవగాహన కల్పించారు.ఇదే విధంగా జీవశాస్త్రంకు సంబంధించి మానవుని జీవశాస్త్ర ప్రయోగాలు, జీవనక్రీయ, శ్వాసకోశ రక్త ప్రసరణ తదితర వాటిపై ప్రయోగాలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తైయ్యబ్ బేగం, హరిపోద్దిన్, శారదా, ఉపాధ్యాయులుతదితరులు పాల్గొన్నారు,

చేపలు పట్టడానికి వెళ్లి వ్యక్తి మృతి

యాలాల ఫిబ్రవరి 28,ప్రభాతవార్త : చేపలు పట్టడానికి వెళ్లిన వ్యక్తి నీటిలో మునిగి శవమై కనిపించిన సంఘటన యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చెన్నారం గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది. ఎస్ఐ. శంకర్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి...చెన్నారం గ్రామానికి చెందినబెస్త నర్సిములు(48)ఆదివారం రోజున చేపలు పట్టడానికి వెళ్లాడు.గ్రామ శివారులో ఉండే బావిలో చేపలు పడుతుండగా ప్రమాద వశాత్తు చేపలవల కాలికి చుట్టుకొని నీటిలో మునిగి మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు.మూడు రోజులుగా ఇంటికి రాకపోవడంతో బావిలో వెతకగా బుదవారంశవంమై తేలడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.సంఘటనా స్థలానాకి చేరుకున్న పోలీసులు శవాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం తాండూరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.కుటీంభికుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు. మృతుని భార్య ఐదేళ్ల క్రితం చనిపోగా,ఇద్దరు పిల్లలున్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రత్నం

సివి రామాన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు దృశ్యం

కోట్‌పల్లి,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త; శాస్త్రీయ దృక్పతాన్ని విద్యార్థి దశ నుండే అలవర్చకోవాలని బార్వాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుసీఎచ్ వెంకట్‌రత్నం అన్నారు. బుధవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలునిర్వహించి సర్‌సీవి రామాన్ చిత్ర పట్టానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. సత్యాన్ని తెలుసుకోడానికి నిర్ధారించడానికి విజ్ఞాన శాస్త్రంలో ఏ పద్ధతి ఉపయోగిస్తుందో ఆ పద్ధతి దైనందిన జీవితంలో ప్రజలంతా ఉపయోగించడమే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవడం అన్నారు. సత్యాన్ని తెలుసుకోవడానికి సైన్స్ అనుసరించే పద్ధతి ఏమిటి 17వ, శతాబ్దం నుండి అభివృద్ధి చెందిన అధునిక సైన్స్ అనుసరించే పద్ధతి అన్నారు. మానవ సమాజాన్ని సామాజిక జీవిగా మనిషిలోని శక్తి యుక్తులనూ అర్థం చేసుకోగలుగుతారన్నారు. ప్రజలను అలా తయారు చేయగలిగితే సమాజం పురోగమిస్తుందన్నారు.అలా కాకుండా మూఢాచారాలు, తర్కవిరుద్ధ భావజాలాన్ని పట్టుకు వేలాడితే అవి సమాజాన్ని వెనక్కు నడుపుతాయన్నారు. చాలా మంది శాస్త్రీయ దృక్పథాన్ని ప్రచారం చేయడం అనగానే సైన్స్‌ను ప్రచారం చేస్తే చాలు అనుకుంటారన్నారు. కానీ శాస్త్రీయ దృక్పథం అనేది కేవలం సైన్స్‌కు సాధ్యమవుతుందని అయన పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వేణుగోపాల్, రాంచంద్రయ్య, అనిత,రాజశేఖర్, విజయ, ఫరూక్, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు,

శివనామస్మరణ పుణ్యకార్యం

జ్యోతిర్లింగ మహాపడిపూజ నిర్వహిస్తున్న గురుస్వామి కమ్మరి భూపాలచారి

జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 28,(ప్రభాతవార్త): శివనామస్మరణ ఎంతో పుణ్యకార్యమని గురుస్వామి కమ్మరి భూపాలచారి అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని కాస్లాబాద్ గ్రామంలో జ్యోతిర్లింగ మహాపడిపూజ, జ్యోతిర్ముడి కార్యమ్రాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివభక్తులు చేసిన భజనలు, కీర్తనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శివనామస్మరణ చేసేవారు సకల సంతోషాలతో ఉంటారని అన్నారు. వారి కష్టాలు తొలగిపోయి సుఖసంతోషాలతో మెలుగుతారని ఆయన అన్నారు.యాదయ్య, నర్సిం హులు, రాధకృష్ణ, అంజి, హారీష్, బుగ్గయ్య, సాయి, పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

మేడ్చల్, ఫిబ్రవరి 28. ప్రభాతవార్త ః ఇంటర్మీడియట్ పరీక్షలు మొదటిరోజు ప్రశాంతంగా జరిగాయి. విద్యార్థులు సమయానికి ముందే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకుని పరీక్షకు హజర య్యారు.ే కంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈపరీక్షల సందర్భంగా మేడ్చల్ పట్టణంలో ఏర్పాటు చేసిన 6 పరీక్ష కేంద్రాల్లో మొదటి రోజు 1903 మంది విద్యార్థులు పరీక్షకు హజరు కాగా 71 మంది గైర్హాజరు అయినట్లు నిర్వహణ అధికారులు తెలిపారు.

మేడ్చల్‌లోని పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు

అల్గోల్ గురుకుల పాఠశాలల సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్న విద్యార్థులు

జహీరాబాద్‌లో...

అంతర్గాంలో సైన్స్ ప్రదర్శనలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

పాపన్నపేట పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్న విద్యార్థులు

రామాయంపేటలో జంతువులు తినే ఆహారంపై ప్రదర్శనగా ఉంచిన ముద్గశ్రీ

చంద్రయాన్-3 ప్రాజెక్టును ప్రదర్శిస్తున్న మంజీరా విద్యార్థులు

ఘనంగా జాతీయ సైన్స్‌దినోత్సవం...

సిర్గాపూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:
మండలంలోని అంతర్గాంలోని యుపిఎస్ పాఠశాలలో బుధవారం విద్యార్థులు సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు తమ మేదస్సును ఉపయోగించి వివిధ తరహాలో ప్రదర్శనలు ప్రదర్శించారు. ఉపాధ్యాయులు శివకుమర్ విద్యార్థులకు పలు కోణాల్లో సైన్స్ ప్రయోగాలను చేయించారు. పాఠశాలలో 4వ తరగతిలో విద్యను ఆర్జిస్తున్న బాలకృష్ణ సీవి రామన్ ముఖ చిత్రాన్ని కంకరతో అందంగా అవిష్కరించారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చిన అతిథులు,గ్రామస్థులు కంకరతో గీసిన సివి రామన్ చిత్రాన్ని చూసి హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో వలంటీర్ జేస్మెక, విద్యార్థులు పాల్గొన్నారు.

సూరారం జడ్పీ ఉన్నత పాఠశాలలో...

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:
విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతలు వెలికి తీసేందుకే సైన్స్ ఫెయిర్ దోహదపడుందని సూరారం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిరెడ్డి అన్నారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులు వివిధ రకాల ప్రయోగాలను నిర్వహించారు. ప్రధానోపధ్యాయుడు సాయిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారికి ఆయా రంగాల్లో శిక్షణ ఇప్పించేలా చూస్తామన్నారు. అనంతరం సీవి రామన్‌పై ఉపన్యాసాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి నీరజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మోర్గి మోడల్ కళాశాలలో...

నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:
మండలంలోని మోర్గి గ్రామంలోని మోడల్ కళాశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.సైన్స్ దినోత్సవాన్ని పురష్కరించుకుని ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో...

జహీరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:
జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం పట్టణంతో పాటు మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు.ఆయా పాఠశాలల్లో విద్యార్థులు సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు ప్రదర్శించి శాస్త్ర సాంకేతిక రంగాలలో తమకున్న నైపుణ్యాన్ని చాటుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఉపాధ్యాయులతో పాటు పోషకులు తిలకించారు. ఆల్గోల్ మైనార్టీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన సైన్స్ దినోత్సవం చూపరులను ఆకట్టుకుంది. కార్యక్రమానికి హైద్రాబాద్ ఇస్రో జూనియర్ ఇంజనీర్ టి రఘువర్మ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల ప్రదర్శనలు ఆసక్తిగా తిలకించారు. సైన్స్‌తోనే మానవ పురోగతి ఉంటుందని, విద్యార్థులు ప్రదర్శించిన రోబోటిక్స్, త్రీడి ప్రింటర్, వర్మి కంపోస్ట్, వాల్కానో ఎయిర్ కూలర్, స్మోక్ డిటెక్టర్, పోల్యూషన్ కంట్రోల్ వంటి వివిధ నమూనాలను తిలకించి విద్యార్థులను, అందుకు సహకరించిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.

పాపన్నపేట మండలంలో...

పాపన్నపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:
జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మండలంలోని ఆయా పాఠశాలలో విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను ఉపాధ్యాయులు, పోషకులు ఆసక్తిగా తిలకించారు. ఈసందర్భంగా సీవీ రామన్ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందరంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంకిషన్, ఉపాధ్యాయులు అశోక్‌కుమార్, అంజాగౌడ్, నాగభూషణం, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రామాయంపేటలో...

రామాయంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :
జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వివేకానంద విద్యాలయంలో విద్యార్థులు ఉత్సాహంగా తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఇందులో భాగంగా ప్రదర్శించిన చంద్రయాన్ 3 ప్రాజెక్టు అతిథులను, తల్లి దండ్రులను, విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. అతిథిగా విచ్చేసిన ఎస్ఐ రంజిత్‌కుమార్ విద్యార్థులను ప్రాజెక్టులకి సంబంధించిన పలు ప్రశ్నలు సంధించగా విద్యార్థులు వాటికి సమాధానాలు ఇవ్వడం జరిగింది. మరో ఎస్ఐ బాల్‌రెడ్డి వారి వెంట ఉన్నారు. అనంతరం ఎఫ్ఆర్‌ఓ విద్యాసాగర్ సెన్సార్‌తో చేసిన ప్రాజెక్టులపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విచ్చేసిన ఎక్సైజ్ సీఐ రాణి, ఎస్ఐ విజయ్‌సిద్దార్థ విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు వీక్షించి అభినందించారు. అతిథులు మాట్లాడుతూ రామాయంపేట వంటి పట్టణంలో ఇంత పెద్ద ఎత్తున ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. పిల్లలకు చదువుతోపాటు సైన్స్ ప్రాజెక్ట్‌లపై అవగాహన కల్పించడం వారి భవిష్యత్తుకు మంచి పునాది లాంటిది అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏ.రామ్ కుమార్, మేనేజ్మెంట్ రవి, ఉపాధ్యాయులు రాంప్రసాద్, ఏగొండ, రవికాంత్, రవి, నరేందర్, అరుణ, దేవి, పీఈటీలు శేఖర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

మంజీరా విద్యాలయంలో...

రామాయంపేటమున్సిపాలిటీ, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:
రామాయంపేట మున్సిపాలిటీలోని మంజీరా విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. నోబెల్ బహుమతి అందుకున్న సి.వి.రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజు సందర్భంగా సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. భారతదేశంలో సైన్స్ విభాగంలో నోబెల్ బహుమతి అందుకున్న గొపన వ్యక్తి అందుకే ఈరోజు ఫిబ్రవరి 28న సైన్స్ దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. కాగా విద్యార్థిని విద్యార్థులు 220 సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఇందులో చంద్రయాన్-3 ప్రాజెక్టు పలువురిని ఎంతగానో ఆకట్టుకుంది. అంతేకాకుండా చంద్రమండలం, హైడ్రాలిక్ లిఫ్ట్, హైడ్రాలిక్ కార్, చేనేత పనివారు, బీడీ కార్మికులు దారమును చేతితో చుట్టడానికి బదులుగా హైడ్రాలిక్ మిషన్ ద్వారా చుట్టడం స్థానికంగా చూపరులను ఆకట్టుకుంది. డిఎన్ఏ సిస్టం, డయాలసిస్ సిస్టం, డిఎన్ఏ పరీక్ష మైక్రోస్కోప్ పరీక్ష, హ్యాండ్ వాష్, టైమర్, రోబోట్, రాకెట్ లాంచర్, డయాలసిస్ చేసే విధానం, ఏటీఎం, గడ్డి కత్తిరించే మిషన్లు, రైలు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ సిగ్నల్స్, పర్యావరణ కాలుష్యం నియంత్రణ, త్రిడి హలోగ్రామ్ మంజీరా ఆంపీ థియేటర్లో సోలార్ సిస్టం ప్రదర్శన, చిరుధాన్యాల ఉపయోగాలు, నీటి బాయిలు తదితర ప్రదర్శనలు విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ సైన్స్ గురించి వివరించారు. ఎప్పుడు, ఎక్కడ, ఎలా అనే ప్రశ్నలతో అనేక విషయాలు తెలుసుకోవచ్చని అన్నారు. గాలి, నీరు, నిప్పు లేనిదే మానవ మనుగడ లేదని ఇవి కాలుష్యం లేకుండా చేసుకోవాలని ప్లాస్టిక్‌ను నివారించాలని చెప్పడం జరిగింది. కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, వాసవిలు మాట్లాడుతూ ఆదిమానవులు గుహల నుంచి గృహాలకు ఎలా వచ్చారు, నీటి నుంచి విద్యుత్ ఎలా తయారు చేయగలరు, ఆ విద్యుత్‌తోనే మంచు గడ్డలు ఎలా పుట్టించగలగడం సైన్స్ ఉన్న స్థాయినుంచి ఉన్నత స్థాయికి మానవులను అభివృద్ధి చెందేలా చేసేది సైన్స్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, అనిల్, శ్రీశైలం, మీనా, సాగరిక, రమ్య, శైలజ తదితరులు పాల్గొన్నారు.

అంతర్గాంలో కంకరతో సీవి రామన్ చిత్రాన్ని గీసిన 4వ తరగతి విద్యార్థి బాలకృష్ణ

శరవేగంగా అమ్మవార్ల ఆలయ పునర్‌నిర్మాణాలు

కొత్తూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : గ్రామ దేవతల ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ అన్నారు. కొత్తూర్ పురపాలికలో గ్రామ పెద్దల సమక్షంలో గ్రామస్థుల సహకారంతో గ్రామదే వతల ఆలయాలు పునర్నిర్మాణం చేపట్టారు. బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో మైసమ్మ ఆలయ గోపురం నిర్మాణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గోపురం నిర్మాణం చేపట్టారు. అనం తరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ.... కొత్తూర్ పురపాలికలో పునర్‌నిర్మాణం చేపట్టిన గ్రామదేవతల ఆలయాలలో ముఖ్యమైన ఘట్టం గోపురం నిర్మాణం ఈ నిర్మాణానికి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి గోపురం నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామ దేవతల ఆలయ నిర్మాణం లో ప్రతి ఒక్కరు తమ విధిగా పాలుపంచుకుని గ్రామదేవతల ఆశీస్సులకు పాత్రు లు కాగాలరన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవి, గ్రామపెద్దలు వేణుగోపాల్‌గౌడ్, సదానందంగౌడ్, బి.యాదయ్య,నాగరాజుచారి, జె. కృష ్ణయ్య, జె.విజయ్‌గౌడ్, విష్ణుచారి, జె.శివ, శ్రీనివాస్‌రెడ్డి, బి.కృష్ణ, ఆంజనేయులు, శ్రీనివాస్‌చారి, రవినాయక్, రాఘవేందర్‌యాదవ్, జె.జంగయ్య, సిద్దుమాస్టర్, చిన్నారెడ్డి, ప్రవీణ్, లక్ష్మణ , గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

శాస్త్రసాంకేతిక రంగాల్లో విజ్ఞానం పెంపొందించుకోవాలి

షాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :
మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర సాంకేతిక రంగాల్లో విజ్ఞానం పెంపొందించుకోవాలని, విజ్ఞాన ప్రదర్శనతోనే విద్యా ర్థుల్లో మేథోశక్తిని పెంచవచ్చని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు నర్సింలు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని షాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక మేళను నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్, ఉపన్యాస పోటీలతో పాటు వైజ్ఞానికమేళను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....విజ్ఞాన ప్రదర్శనలతోనే విదా ర్థుల మేథస్సు పెంపొందుతుందన్నారు. విద్యార్థులు చేసిన వివిధ సైన్స్ ప్రయోగాలను పరిశీలించి వాటి ఉపయోగాలను విద్యార్థలను అడిగి తెలుసుకు న్నారు. అలాగే మాంటిసోరి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.సీనియర్ ఉపాధ్యాయులు దేవిడ్‌రెడ్డి, విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు రాంచెందర్, వసుంధర, నర్సింలు, బాల కృష్ణ, నిర్మల, సరోజ, రాధ, ఆంజనేయులు, కేధరనాథ్,మల్లిఖార్జున్, ప్రభాక ర్‌రెడ్డి, రుక్మిణి, ఏడబ్ల్యూఎస్ శిక్షకులు నాగసాయి తదితరులు ఉన్నారు.

ఇప్పలగూడెంలో సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

మర్కుక్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త): మర్కుక్ మండలం ఇప్పలగూడెం గ్రామంలో గల వైకుంఠధామంకు నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను బుధవారం వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి పలువురు నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని స్మశానవాటికకు వెళ్ళడానికి సరైన రోడ్డు లేకపోవడం వల్ల ఈజిఎస్ నిధులు రూ.5 లక్షల వ్యయంతో సిసి రోడ్డును నిర్మించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి, ప్రసన్నసుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్, నాయకులు మంద నాగిరెడ్డి, సోకుల హనుమంతరెడ్డి, చంద్రారెడ్డి, రాజు, హనుమంతరెడ్డి, శ్రీకాంత్, రాజు తదితరులు ఉన్నారు.

కాలం చెల్లిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి అవసరమా?

-కరణం, సిద్రాలలు కాంగ్రెస్‌లో చేరడంపై నేతల అసంతృప్తి
-అధికార పార్టీ అండదండలు లేకుండా పొద్దుగడవని నేతలంటూ ఫైర్

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న యాలాల కాంగ్రెస్ నేతలు

యాలాల ఫిబ్రవరి 28,ప్రభాతవార్త : కాలం చెల్లిన (ఔట్ డేటెడ్) బిఆర్ఎస్ నాయ కులు కరణం పురుషోత్తంరావు,సిద్రాల శ్రీనివాస్‌లు కాంగ్రెస్‌లో చేరడాన్ని యాలా ల మండల కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించి నిరసన వ్యక్తం చేశారు. బుదవారం మండల కేంద్రంలోని బాకారం శ్రీ హనుమాన్ దేవాలయ ఆవరణలో పిఎసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి,సీ నియర్ నాయకులు చెన్నారం అనీల్‌కుమార్,మల్లయ్య, కోల్కుంద హన్మంతు, గురురాజ్ జోషీ,అక్బర్‌బాబా, మంగళిమల్లయ్య, నాగయ్య,మహిపా ల్‌యాదవ్, మైనుతో పాటు కార్యకర్తలు మీడియా సమావేశంనిర్వహించి కరణం,సిద్రాలల రాజకీయ మనుగడ తీరుపై ఫైర్ అయ్యారు.చేవెళ్లలో జరిగిన కాంగ్రెస్ పార్టీ జన జాతర మహాసభలో యాలాల మండలానికి చెందిన వీరిద్దరు సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న విషయంపై నేతలు గుర్రుమన్నారు. రెండు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహ ర్‌రెడ్డి ఓటమికి అహోరాత్రులు కష్టపడ్డ కరణం పురుషోత్తంరావు ,సిద్రాల శ్రీని వాస్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరడం సిగ్గుచేటని వారు మండిపడ్డారు. స్థానిక కాంగ్రెస్ నేతలకు, ఎమ్మెల్యేకు కూడా సమాచారం లేకుండా ఈ ఔట్ డేటెడ్ నేతలు కాంగ్రెస్ తీర్థంపుచ్చుకున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల ప్రజలు వీరి నాయకత్వాన్ని ఛీదరించుకుంటున్నారని,అందుకు గత ఎన్నికల్లో మహేందర్‌రెడ్డి, తాజాగా రోహిత్‌రెడ్డిలు ఓటమి పాలవ్వడం అందుకు నిదర్శనమని వారు ఆరో పించారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డికి బినామీ అని బద్నాం చేసే నాయకులు ఖబర్దార్ అంటూ వారు హెచ్చరించారు. ఎమ్మెల్యే మచ్చలేని నాయ కుడని ఆయన నాయకత్వంలో పనిచేయడానికి తాముసిద్ధంగా ఉన్నామని వారు ముక్త కంఠంతో పేర్కొన్నారు.కాంగ్రేస్‌లో ఉన్న నాయకులే చాలని ఈ ఇద్దరు కాంగ్రేస్‌లో చేరడంతో రానున్న ఎంపి ఎన్నికల్లో యాలాల మండలం నుంచి కాంగ్రేస్ పార్టీకి మెజార్టీ మాట ఎలా ఉన్నా.... సుమారు నాలుగు వేల వరకు మెజార్టీ తక్కువగా వచ్చే అవకాశంఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఎమ్మెల్యే, పార్టీ అధిష్టానం ఎవ్వరికి పని చేయమన్నా పని చేసి యాలాలమండలం నుంచి భారీ మెజార్టీ అందివ్వడానికి సిద్ధంగా ఉన్నామ న్నారు. ఆ ఇద్దరి నేతల ఆధిపత్యం సహించేదిలేదన్నారు.ఇదే విషయమై త్వరలో ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు.పార్టీలో కష్టపడి పనిచేసిన నాయకుల కు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు.కొత్తగా వచ్చిన వారి స్థానం వారిదేనని ఏ ఒక్కరూ అధైర్య పడవద్దని, మనోహర్‌రెడ్డి విజయానికి కష్టపడి పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు తగిన గుర్తింపుఉంటుందని సురేందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, గురురాజ్‌జోషీలు భరోసా కల్పించారు. అధికార పార్టీ అండదండలు లేకుండా పట్టుమని మూడు మాసాలు కూడాగడపని ఈ నేతలతో కాంగ్రేస్‌కు నష్ట మే గాని లాభం లేదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రేస్ పార్టీనాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

కొండపాక, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : మండలానికి చెందిన ఒక నాయకుడు నన్ను ఎదగకుండా చెయడంవల్ల, నాకు ఏలాంటి పదవులు రాకుండ అడ్డు పడడం వల్ల నేను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు అనంతుల నరేందర్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో బిషి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రబాకర్ సమక్షంలో డిసిసి అధ్యక్షుడు తుంకుంటా నర్సా రెడ్డి అధ్వర్యంలో కా ంగ్రెస్ పార్టీలో చేరగా మంత్రి అయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. తన శక్తి వంచన మేరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి కృషి చేస్తానని తెలపారు. అదే విధంగా కొండపాక మాజీ ఎంపిటీసీ లక్ష్మారెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కొండపాక మండల పార్టీ అధ్యక్షుడు వాసరి లింగరావు, కుకునూరుపల్లి మండల అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్‌రెడ్డి, కా ంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాణిక్‌ప్రభు పాఠశాలలో స్వయం పాలన జరుపుకుంటున్న విద్యార్థులు

మాణిక్‌ప్రభు పాఠశాలలో స్వయం పాలన

జహీరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: పట్టణంలోని మాణిక్‌ప్రభు ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి స్వయం పాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. డిఈఓగా గాయత్రి, ఎంఈఓగా ఐశ్వర్య, ప్రధానోపాధ్యాయులుగా గౌతమ్, ఉపాధ్యాయులుగా అఖిల, మేఘన, ప్రత్యూష, నందీశ్వర్‌రెడ్డి, విశాల్, అక్షయ్, వర్ధన్ విశాల్, సుమిత్ రామ్ రాథోడ్‌లు ఉపాధ్యాయులుగా విదులు నిర్వహించి తమతోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులైన విద్యార్థులకు పాఠశాల బాధ్యులు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం వెంకటయ్య, ఉపాధ్యాయులు అరుణ, స్వరూప, నాగలక్ష్మి, కల్పన, అనిత, సునీత, సువర్ణ, రాజేశ్వరి, శివశంకర్‌లు పాల్గొన్నారు.

కడ్పల్ మండల ప్రజాపరిషత్ పాఠశాలలో...

కడ్పల్‌లో స్వయం పారిపాలన జరుపుకుంటున్న విద్యార్థులు

సిర్గాపూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: మండలంలోని కడ్పల్ గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా సాత్విక్, ఎంఈఓగా మధు, డిఈఓగా ప్రణీత్, జిల్లా పాలనాధికారిగా అక్షిత, ఉపాధ్యాయులుగా సావిత్రి, సాత్విక, భవాని, మహేష్, విష్ణు, శ్రద్ధ, అన్వేష్, సంజన, అలేఖ్యలు వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ చాటిన ఉపాధ్యాయులైన విద్యార్థులను పాఠశాల బాధ్యులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో 10 విద్యార్థులకు వీడ్కోలు

-అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

రామచంద్రాపురం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: వెలిమెలలోని తెలంగాణ మోడల్ పాఠశాలలలో బుధవారం 10 విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. 9 విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎ.రామ్ ప్రసాద్ మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అందుకుని ఉన్నతులుగా ఎదిగేందుకు చొరవ తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇంత వరకు పాఠశాల నుంచి 8 బ్యాచ్ విద్యార్థులు 10 పరీక్షలు రాసి మంచి శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం పాఠశాలలో విద్యను ఆర్జించిన 10 విద్యార్థులు ట్రిబుల్ ఐటిలో సీట్లు పొందినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన సమతా సైనిక్‌దళ్

ఎమ్మెల్యే మాణిక్‌రావును కలిసిన సమత సైకిక్ దళ్ నాయకులు

జహీరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: ఏప్రిల్ 14న నిర్వహించే భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహం వద్ద మరమ్మతు పనులు (పాడైన గ్రిల్, గ్రానైట్, టైల్స్, లైటింగ్, వాటర్ ఫౌంటేన్ తదితర) చేయించాలని సమతి సైనిక్‌దళ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రవికుమార్, డివిజన్ అధ్యక్షుడు సురేష్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమత సైనిక్ దళ్ నాయకులు ఎమ్మెల్యేను కలుసుకుని వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రవికుమార్, సురేష్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం వద్ద మరమ్మతులకు వెంటనే సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి పనులు పూర్తయ్యేలా చొరవ తీసుకుంటామని ఎమ్మెల్యే హామి చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ డివిజన్ కోశాధికారి కొనింటి నర్సింలు, యూత్ అధ్యక్షులు గోపాల్, నాయకులు ప్రేమ్, కృష్ణ, రవి పాల్గొన్నారు.

చెరుకు రైతులకు బకాయిల చెల్లింపు

జహీరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: మండలంలోని ట్రైడెంట్ చక్కర కర్మాగారం చెరుకు రైతులకు తీపి కబురు వినిపించింది. చెరుకు రైతుల బకాయి బిల్లుల కోసం ప్రభుత్వం కర్మాగారాన్ని వేలం వేసేందుకు కర్మాగారానికి నోటీసు పంపడంతో మేల్కొన్న యాజమాన్యం బిల్లులు చెల్లించేందుకు ముందుకు వచ్చింది. కర్మాగారానికి గత ఏడాది తోలిన చెరుకు బిల్లులు రైతులు ఖాతాల్లో జమచేస్తున్నట్లు కర్మాగార డైరెక్టర్ ఖిజర్ యాపై పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సమక్షంలో రైతులకు చెల్లించాల్సిన 7.38 కోట్ల రూపాయల బకాయి బిల్లులకు గాను 5 కోట్ల రూపాయలను 1973 మంది రైతులకు చెల్లిస్తున్నట్లు, మిగతా 2.38 కోట్ల రూపాయలను త్వరలోనే చెల్లిస్తామని డైరెక్టర్ ఖిజర్ యాపై తెలిపారు. గత యాజమాన్యంలో నెలకొన్న పలు సమస్యల మూలంగానే రైతులకు బిల్లులు చెల్లింపులో జాప్యం చోటు చేసుకుందని, మిగిలిన బకాయిలను సోమవారం నాటికి నయా పైసా బకాయి లేకుండా రైతులందరికి చెల్లిస్తామని ఖిజర్ యాపై పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ సతీష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నాడు ఆయన మాట్లాడుతూ చిన్నశంకరంపేట 33/11 కేవి విద్యుత్ కేంద్రంలోని మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు పట్టణ కేంద్రమైన చిన్నశంకరంపేటతో పాటు, రుద్రారం, చందంపేట, కామారం, పారిశ్రామిక వాడకు విద్యుత్ సరఫరా నిలిచిపోనుందని తెలిపారు. కావున రైతులు, వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు.

శిథిలావస్థలో అంతారం పాఠశాల

-మన ఊరు మన బడి హామీలు ఎండమావులేనా ?

మునిపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని సౌకర్యాలతో ఉన్న పాఠశాలలో విద్యను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమాన్ని ఆరంభించింది. శిథిలావస్థలో ఉన్న పాఠశాలల్లో మరమ్మత్తు పనులు, కొత్త నిర్మాణాలు చేపట్టేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించింది. గత ఆరు మాసాల క్రితం అంతారం గ్రామంలోని ఉన్నత పాఠశాల శిథిలావస్థలో కొట్టుమిట్టాడుతోంది. తగరతి గదుల పైకప్పులు పెచ్చులూడుతుండటం, వర్సాకాలంలో పైకప్పులు కూలిపోయే దుస్థితి కానవస్తున్నా అధికారులు కాని, పాలకులు కాని పట్టించుకున్న పాపన పోలేదు. గత ఆరు మాసాల క్రితం జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి పాఠశాలను పరిశీలించారే తప్ప మరమ్మత్తులకు కాని, కొత్త భవన నిర్మాణానికి కాని నిధులు మాత్రం మంజూరు చేయించలేకపోయారు అన్న ఆరోపణలు వినవస్తున్నాయి. అంతారం పాఠశాలను మన ఊరు మన బడి కార్యక్రమంలో మరమ్మత్తులు చేయిస్తారన్న ఆశలు ఎండమావులుగానే మిగిలిపోయాయని విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. స్థానిక శాసన సభ్యులు విద్యాశాఖ మంత్రి అయిన దామోదర్ రాజనర్సింహా ప్రత్యేక చొరవ తీసుకుని పాఠశాలలో మరమ్మతు పనులు, కొత్త భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి విద్యార్థులు క్షేమంగా పాఠాలు అందుకోవడం, ఉపాధ్యాయులు పాఠాలు బోధించేలా చర్యలు తీసుకోవాలని గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు వినతి చేస్తున్నారు.

అంతారం పాఠశాల గది పైకప్పు శిథిలమైన దృశ్యం

ఎల్గోయి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

మనూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: మండలంలోని ఎల్గోయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందచేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు తుల్జమ్మ సిద్దారెడ్డి, ప్రదానోపాధ్యాయులు సంజీవరెడ్డి, దిగంబర్‌రెడ్డి, అశోక్ పాటిల్, శివాజీ రావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తెలు, మెట్టెలు అందజేత

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: చిన్నశంకరంపేట మండలం కామారం గ్రామానికి చెందిన మల్లమ్మ, నర్సింలుల కూతురు స్వాతి వివాహానికి గ్రామ మాజీ సర్పంచి గడీల హెమలత సుధాకర్ బుధవారం నాడు పుస్తెలు, మట్టెలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

కొల్చారంలో...

కొల్చారం, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: మండల కేంద్రానికి చెందిన చింతల సాదుల సత్యమ్మ, సాయిలు కుమార్తె సహస్రకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామిరెడ్డి రఘువీరారెడ్డి సహకారంతో బుధవారం కొల్చారంలోని సాదుల సత్యమ్మ గృహానికి వెళ్లి పుస్తెలు, మట్టెలను బిజెపి నాయకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కొల్చారం శాఖ భూత్ అధ్యక్షులు తుమ్మలి సంతోష్, మండల ఉపాధ్యక్షులు రాజుగారి కృష్ణ, బిజెపి నాయకులు తమ్మలి నవీన్ కుమార్‌తో పాటు తదితర బిజెపి నాయకులు ఉన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: మండల పరిధి మిర్జాపల్లి గ్రామానికి చెందిన సిద్దిరాములు ఆనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా, ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని పంపగా బాధిత కుటుంబ సభ్యులకు మాజీ సర్పంచి జనార్ధన్, మనోజ్ కుమార్‌లు అందించారు. వీరి వెంట సంజీవులు, లక్ష్మయ్య, చింతల శంకర్, సంధిగారి మహేష్ గౌడ్, సంధిగారి చంద్రశేఖర్‌గౌడ్ తదితరులున్నారు.

శెల్గిర పాఠశాలలో సైన్స్ దినోత్సవం

మనూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: మండలంలోని శెల్గిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ విజ్ఞాన దినోత్సవం (సైన్స్ డే)ను ఘనంగా జరుపుకున్నారు. సైన్స్ టాలెంట్ పరీక్షలో మండల స్థాయిలో మొదటి బహుమతిని పాఠశాల విద్యార్థి ఎ.శివకుమార్ కైవశం చేసుకున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు అనిత వివరించారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి జిల్లా స్థాయిలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. మొదటి స్థానం కైవశం చేసుకున్న విద్యార్థి శివకుమార్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు మంజులదేవి, నర్సప్ప, జ్యోతి, అంజయ్య, సాయిబాబా, నరజలు ప్రత్యేకంగా అభినందించారు.

చేర్యాల జడ్పీహెచ్ఎస్‌లో...

కంది, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: మండలంలోని చేర్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో 9వ తగరతిలో విద్యను అందుకుంటున్న తేజస్వినీ మైదానంలో రంగులతో వేసిన సివి రామన్ చిత్ర పటం ఆకట్టుకుంది. విద్యార్థులు పలు సైన్స్ ప్రాజెక్టులు, మోడళ్లు ప్రదర్శించారు. 7వ తరగతి విద్యార్థులు మూడ నమ్మకాలపై ప్రదర్శన విజ్ఞాన దాయకంగా ఉంది. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్ క్విజ్, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య, ఉపాధ్యాయులు జగన్ మోహన్‌రెడ్డి, స్వప్న, లక్ష్మయ్య, సోమ శేఖర్, రాజు, సంజీవులు, మీనాక్షి, నిర్మల, నర్సింలు, ధన్‌రాజ్, నాగేందర్, శోభ, సంహిత తదితరులు పాల్గొన్నారు.

నస్కల్ పాఠశాలలో...

నిజాంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ ప్రాథమిక పాఠశాలలో నోబెల్ అవార్డు గ్రహీత భారతరత్న సర్ సివి. రామన్ జన్మదిన సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేత సైన్స్ అంశాలపై వివిధ రకాల ఎగ్జిబిట్స్ తయారు చేయించడం జరిగింది. విద్యార్థులు తయారుచేసిన ఎగ్జిబిట్స్ పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సాగరిక ఎల్లయ్య, ఉపాధ్యాయులు రజని, మన్మధ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

రేజింతల్ పాఠశాలలో ఆకట్టుకున్న ప్రదర్శనలు

న్యాల్‌కల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: మండలంలోని రేజింతల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో విద్యను ఆర్జిస్తున్న విద్యార్థులు 100కుపైగా సైన్స్ ప్రదర్శనలు ప్రదర్శించారు. థర్మకోల్, ప్లాస్టిక్ రహిత వర్కింగ్ మోదల్స్‌లను విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ మారుతి, ఎంపిటిసి సభ్యులు, వ్యవసాయ అధికారి, కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రేజింతల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లాలయ్య, సఫియా సుల్తానా, నట్‌రాజ్, విద్యార్థులు, పోషకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



అంతారం జడ్పీహెచ్ఎస్‌లో వార్షికోత్సవం జరుపుకుంటున్న విద్యార్థులు

అంతారం జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా వార్షికోత్సవం

మునిపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: మండలంలోని అంతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం వార్షికోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు సయ్యద్ సాబెర్ అలీ కొన్ని సంవత్సరాలుగా పాఠశాల సాధించిన విజయాలను వివరించారు. పాఠశాల అభ్యున్నతికి తమవంతు సహకారం ఉంటుందని పలువురు వక్తలు హామి చేశారు. కార్యక్రమానికి హాజరైన అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, డీలర్ మాణయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజ్, ఎంఐఎస్‌సిఓ నరేష్, సిఆర్‌పి విఠల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ

రామాయంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఆర్. వెంకటాపూర్‌లో బుధవారం పుర్ర రామస్వామి ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం కమిటీ, ముఖ్య అతిథులు పాతూరి రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు, జై భీమ్ అధ్యక్షులు లద్ద నర్సింలు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బండారి కిషన్, గ్రామ పెద్దల సమక్షంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా పుర్ర రామస్వామి మాట్లాడుతూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొమ్మగళ్ల స్వామి, కార్యదర్శి బండారి శ్రీను, బండారికిషన్, కొమ్మగళ్ల కృష్ణ, మాజీ గ్రామ ఉపసర్పంచ్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన ఉండాలి

సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న విద్యార్థులు

కొల్చారం, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన ఉండటమే కాకుండా అందులోని విషయాలను సమగ్రంగా, సృజనాత్మకత ద్వారా కొత్త విషయాలను తెలుసుకోవాలని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు రంగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్‌రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయురాలు ప్రమీల అన్నారు. కొల్చారం మండలం రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫేయిర్ నిర్వహించారు. కొల్చారం మండలం రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల సైన్స్ ఉపాధ్యాయురాలు ప్రమీల ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన 96 ప్రయోగాలను పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. ఈ ప్రయోగాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అలాగే నవ జీవన్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పరిశీలించి ప్రయోగాల ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయురాలు ప్రమీల మాట్లాడుతూ సర్ సవి రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరించిన సందర్భంగా ఈ రోజున 96 ప్రయోగాలను ప్రదర్శించామన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మోసం చేసిన వ్యక్తి రిమాండ్

-ఏడుగురి నుంచి రూ. 5లక్షల 40వేల వసూలు

రామచంద్రాపురం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని ఫేక్ డాక్యూమెంట్ చూపించి మోసం చేసిన వ్యక్తికి రిమాండ్‌కు తరలించిన సంఘటనకు సంబంధించి రామచంద్రాపురం పోలీసుల కథనం ప్రకారం... బహెచ్ఈఎల్‌లో విధులు నిర్వహించే సత్యసీల్ కర్మాగారంలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటే 7గురు వ్యక్తుల నుంచి 5లక్షల 40వేల రూపాయలను వసూలు చేసి ఉద్యోగాలు ఇప్పించకుండా మోసం చేయడంతో మల్లన్నగారి విఠల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన రామచంద్రాపురం పోలీసులు సత్యసీల్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి కేసు ను దర్యాప్తు చేస్తున్నట్లు రామచంద్రాపురం పోలీసులు పేర్కొన్నారు.

ఇందిరమ్మ హయాంలోనే అభివృద్ధి : ఎమ్మెల్యే

ఖేడ్ నూతన మున్సిపల్ చైర్మన్‌గా ఆనంద్ స్వరూప్ శెట్కార్, వైస్ చైర్మన్‌గా శంకర్‌సేట్ ఎన్నిక

నారాయణఖేడ్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: ఇందిరమ్మ హయాంలోనే ఎంతో అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్ మున్సిపాల్ చైర్మన్‌గా ఆనంద్‌స్వరూప్‌శేట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్‌సేట్‌లు నూతనంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారస పార్టీ నుంచి రాష్ట్రంలో అనేక మంది భారస కార్యకర్తలు, కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నారన్నారు. భారస అధికారంలో ఉన్నపుడు నాయకులు, కార్యకర్తలు ప్రజలకు మోసం చేశారే తప్ప అభివృద్ధి చేయలేదన్నారు పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ మాత్రం అబివృద్ధి చేయలేదని పార్టీ నాయకులే బాగుపడ్డరని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రావాలని ప్రజలు కంకణం కట్టారని అన్నారు. సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే నాలుగు పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. గ్యాస్ సిలెండర్ రూ.500, 200 వందల యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా రెండు రోజుల కిందటే పథకాలు ప్రారంబించడం జరిగిందన్నారు. పది సంవత్సరాల కాలంలో ఎక్కడ వేసిన గోంగడి అక్కడే ఉందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి హామీలన్ని నేరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టరు వసంతకుమారి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

సిద్ధివినాయకుడి దర్శనానికి బారులు తీరిన భక్తులు

భక్తులచే పూజలందుకున్న చందన లేపనుడు

-సిద్ధివినాయక ఆలయంలో సిద్ధిబుద్ధి సమేత కళ్యాణం

న్యాల్‌కల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: సంకష్టహర చతుర్థి పర్వదినాన్ని పురష్కరించుకుని మండలంలోని స్వయంభూ సిద్ధివినాయక, వర సిద్ధి వినాయక ఆలయాల్లో చందన లేపనుడు భక్తులతో ప్రత్యేక పూజలు అందుకున్నాడు. బుధవారం రేజింతల్ గ్రామ శివారులోని స్వయంభూ సిద్ధివినాయక ఆలయ పరిసరాలను, గర్భగుడిని రంగు రంగు పూలతో అందగా ముస్తాబు చేశారు. అర్చకులు మోహన్‌రావు, వినోద్, ప్రకాశ్, వెంకటేశ్వర్ జ్యోషిలు స్వయంభూ విగ్రహానిక అభిషేకం, చందన లేపనంచేసి రంగు రంగు పూలు, గరకతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో సిద్ధి బుద్ధి సమేత గణపతి కళ్యాణోత్సవాన్ని భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులకు ఆయా ప్రాంతాలకు చెందిన 13 మంది దాతల సహకారంతో ప్రసాద, అన్నదాన వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని హద్నూర్ గ్రామ శివారులోన స్వయంభూ వరసిద్ధి వినాయక ఆలయంలో పూజారి సిద్దయ్య స్వామి మంత్రాలు వల్లిస్తూ పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదం అందచేశారు.

కార్పొరేటర్‌కు రాంకీ టీం కృతజ్ఞతలు

రామచంద్రాపురం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: భారతీ నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డికి జిహెచ్ఎంసీ అనుబంధ సంస్థ రాంకీ టీం బృంధం కృతజ్ఞతలు తెలిపారు. గత వారం కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి లేవనెత్తిన పలు సమస్యలను అధికారులు పరిష్కరిస్తూ ఆర్ఎఫ్‌సి వాహనం (4 టిప్పర్ చెత్త పట్టే సమార్థ్యం) ఏర్పాటు చేయడం జరిగిందని కార్పొరేటర్ పేర్కొన్నారు. వాహనం ఏర్పాటుతో మాక్స్ సొసైటీ కాలనీకి వెళ్లే దారిలో పేరుకు పోయిన చెత్త చెదారాన్ని తొలగించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాంకీ సర్కిల్ ఇంచార్జి సుమన్, సూపర్‌వైజర్ అనిల్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలి

చిన్నశంకరంపేటలోని దుకాణంలో వివరాలను పరిశీలిస్తున్న లక్ష్మీ ప్రవీణ్

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందించాలని మండల వ్యవసాయాధికారి లక్ష్మీప్రవీణ్ తెలిపారు. బుధవారం మండల పట్టణంలోని ఎరువుల దుకాణాలను ఆయన పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. రైతులకు ప్రభుత్వ అనుమతులు పోందిన విత్తనాలను మాత్రమే రైతులకు అందించాలని విత్తనాల దుకాణాయజమానులకు ఆయన సూచించారు. విత్తనాలను తీసుకున్న రైతులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలన్నారు. ఎరువుల వివరాలను నోటీసు బోర్డులో పోందుపర్చాలని సూచించారు. అనుమతులు లేని, నాణ్యత లేని విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు అనుమతి ఉన్న షాపులో మాత్రమే ఎరువులు, విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. రైతులను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు తప్పవన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు

బోర్డుపై హాల్‌టికెట్ వివరాలను సరిచూసుకుంటున్న విద్యార్థులు

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. పరీక్షకు 311 మంది పరిక్ష రాయాల్సి ఉండగా 299 మంది హాజరవ్వగా, 12 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రం వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

చెరువు పూడిక పనులు ప్రారంభం

ధర్పల్లిలో చెరువు పూడిక ప